RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 232 శుక్రవారం, సెప్టెంబర్ 04, 2026 , పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### హైకమాండ్‌ను రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి

# నన్ను బర్తరఫ్ చేయించారు

- రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదని వివరణ
- అధిష్ఠానానికి ఇచ్చిన లేఖను మీడియాకు ఇచ్చిన కొండా సురేఖ



**హైదరాబాద్ :**మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలన్న నిర్ణయంపై కొండా సురేఖ స్పందించారు. తనని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని ఖండించారు. నిర్ణయానికి ముందు తన వివరణ తీసుకోవాల్సిందని తెలిపారు. తన కుమార్తె వ్యాఖ్యలకు తననెలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని, ఆమె వ్యాఖ్యలు ఆమెవేనని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి పట్టుబట్టి : ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు.తన మీద, తన మాజీ ఓఎస్‌డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు."సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదువులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానక రంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకో లేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉంది" – కొండా సురేఖమంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్‌డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు.

### భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి

# కొత్త అవకాశాలు



**న్యూ ఢిల్లీ :**ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్న వేళ భారత్, బెల్జియం ద్వైపాక్షిక సంబంధాలను మరింత వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య గురువారం విస్తృత చర్చలు జరిగాయి. అందు లో వాణిజ్యం, రక్షణ, కీలక ఖనిజాలు, క్లీన్ ఎనర్జీ, అధునాతన సాంకేతికత వంటి అంశాల పై ప్రధానంగా చర్చించారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశం లో ప్రధాని మోదీ ప్రపంచ పరిస్థితులు, భారత్ ఆర్థిక ప్రగతి, శాంతి–భద్రత వంటి అంశాలపై మాట్లా డారు. ప్రస్తుతం ప్రపంచం తీవ్ర మార్పులు, అనిశ్చితి తో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని అన్నారు. ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అంతర్జాతీయ పరిణామాల ప్రభావం పడుతోం దని మోదీ పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగు తున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ వృద్ధి కొనసాగడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతి ఇప్పుడు ప్రపంచానికి విశ్వాసాన్ని కలిగించడంతో పాటు కొత్త అవకాశాలకు దారితీస్తోందని మోదీ అన్నారు.

### తెలంగాణ రైతాంగానికి

# నీళ్లు ఇవ్వరా?



**మిర్యాలగూడ:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఫోన్ చేస్తే ఆటోలో యూరియా వచ్చేదని, కాంగ్రెస్ పాలనలో మాత్రం యూరియా కోసం రైతులు తమ చెప్పులను లైన్లలో పెట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. నల్లగొండ జిల్లాకు దరిద్రాన్ని తెచ్చుకుని నెత్తిన పెట్టుకున్నా మని. రక్తం రుచి మరిగిన కాంగ్రెస్ రాక్షస పులిని తెచ్చుకున్నా మంటూ ఘాటు వ్యాఖ్య లు చేశారు. మిర్యాలగూడలో కేటీఆర్ (గురువారం) పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులపై తీవ్ర విమర్శలు గుప్పించారు.నాగార్జునసాగర్‌లో నీళ్లు ఉన్నప్పటికీ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రు లు శనిలాదాపురించారని కేటీఆర్ ధ్వజమె త్తారు. తెలంగాణ రైతుల కళ్లల్లో నీళు తెప్పి ంచిన 'నీళ్ల మంత్రి' ఉత్తమ్ కుమార్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఈ సం దర్భంగా ఎస్–ఎల్‌బీసీ సొరంగం ప్రమాద ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలనూ కేటీఆర్ ప్రస్తావించారు. సొరంగంలో 'వాటర్‌లో నీళ్లు కలిశాయి' అంటూ మంత్రి మాట్లాడారని.. అసలు ఆయన 'క్వార్టర్‌లో నీళ్లు కలిశాయో ఏమో' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నీళ్ల కోసం రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే వారిని గెదుముతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వ్యవహారం కూడా అందుకు భిన్నంగా లేదని విమర్శించారు.

### యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం

## చెప్పాల్సిందే



**బిహార్:**బిహార్‌లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలు, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. ఆందోళనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టారు. యువత గొంతును అణచివేసే ఏ ప్రభుత్వమైనా చివరికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని బీజేపీని ఉద్దేశించి హెచ్చరించారు. పరీక్షల్లో అక్రమాలు, నియామక ప్రక్రియలో పారదర్శకత కోరుతూ పోలీసుల చర్యలను ఎదుర్కొన్న బిహార్ విద్యార్థులు, యువతను రాహుల్‌గాంధీ కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభించిన

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** సైదాబాద్ స్టీల్ ఫ్లైఓవర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (గురువారం) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం స్టీల్ బ్రిడ్జికి సంబంధి ంచిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లైఓవర్ వివరాలను ముఖ్యమంత్రికి జీహెచ్‌ఎంసీ అధికారులు వివరించారు. దీని ప్రారంభంతో గ్రేటర్ హైదరాబాద్‌లో మరో భారీ వంతెన అందుబాటులోకి వచ్చినట్లైంది.భాగ్య నగరంలో ఇప్పటికే అతి పొడవైన స్టీల్ వంతెన 2.3 కిలోమీటర్ల పొడవుతో ఇందిరాపార్కు నుంచి వీఎస్‌టీ వరకు ఉంది. తాజాగా సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని 3.32 కి.మీ.ల పొడవుతో రూ.620 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ వంతెన చంచల్‌గూడ జైలు నుంచి సంతోష్ నగర్‌లోని యాదగిరి థియేటర్ వరకు ఉంది. కాగా, వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నాలుగు లేన్ల ఈ బ్రిడ్జి నిర్మాణానికి 2020లో శంకుస్థాపన జరిగింది.ఈ వంతెన అందుబా టులోకి రావడంతో నల్లగొండ ఎక్స్ రోడ్డు నుంచి ఒవైసీ ఆస్పత్రి జంక్షన్ వరకు 5 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం లభించింది. కాగా, ప్రస్తుతం ఈ మార్గంలో ప్రయాణించేందుకు 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతోంది. తాజాగా బ్రిడ్జి ప్రారంభంతో నగరవాసులకు ప్రయాణం సులభం కానుంది.

### కొండా సురేఖ వివాదంపై స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్ :**తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. ఈ విషయంలో పార్టీ అధి ష్ఠానం తీసుకునే నిర్ణయమే అంతిమమని, దానికి అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.మునుగోడులో పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో పాల్గొన్న అనంతరం రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. "కొండా సురేఖ కు సంబంధించిన పూర్తి నివేదిక హైకమాండ్ వద్ద ఉంది. పార్టీ తీసుకునే నిర్ణయానికి ఆమె కట్టుబ డి ఉండాలి" అని ఆయన వ్యాఖ్యానిం ారు. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ, పునర్వ్యవ స్థీకరణ వంటి అంశాలను కాంగ్రెస్ అధిష్ఠానమే పర్యవేక్షిస్తుందని తెలిపారు.గత పదేళ్లుగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడిన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయడమే తన ప్రధాన కర్తవ్యమని రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. సంక్షేమం పైనే ఉందని పేర్కొ న్నారు. మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్‌కు లేఖ రాశారన్న వార్తల నేపథ్యంలో ఈప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### అమరావతి సంగమం నిర్మాణానికి

# రూ.759.79 కోట్లు



**అమరావతి,:** 31 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి సచివాల యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ మీటింగ్‌లో రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులు, మత్స్యకారులు, అమరావతి, సాగు నీరు, విద్యుత్, పారిశ్రామిక రంగాలకు సంబ ంధించిన కీలక ప్రతిపాదనలకు ఆమోదం లభించింది.అలాగే రైతులకు ఆర్థిక చేయూతపై కేబినెట్‌లో కీలక ప్రతిపాదనలు జరిగాయి. తోతాపురి మామిడికి మద్దతు ధర కోసం మార్క్‌ఫెడ్‌కు రూ.281 కోట్ల నిధులు సమకూర్చుకునే ప్రతిపాదన, పొగాకు రైతులకు ఐదీ ద్వారా రూ.94 కోట్ల ఆర్థిక సాయం అంశాలు కేబినెట్ ముందుకు వచ్చాయి. మత్స్యరంగాన్ని ప్రోత్సహించేలా రిజర్వాయర్ కేజ్ కల్చర్ పాలసీ–2026 ముసాయిదాకు ఆమోదం తెలిపింది.'అమరావతి సంగమం' నిర్మాణానికి రూ.759 కోట్ల 79 లక్షల పరిపాలనా అనుమతి ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల స్థానంలో బీటీ రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనపైనా చర్చ జరిగింది. అమరావతి రైల్వే కనెక్టివిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శాఖమూరులో స్టేట్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, గుడ్ గవర్నెన్స్ సంస్థలతో 'అమరావతి సంగమం' నిర్మాణం చేపట్టనున్నారు. సాగునీరు, వరద పునరుద్ధరణకు సంబంధించి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 78 పనులకు రూ.6 కోట్ల24 లక్షలకు పైగా పరిపాలనా ఆమోదం, వ్యయానికి అనుమతిపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

### బీసీ మహిళ కాబట్టే

# వేటు వేశారు



**హైదరాబాద్ :**తెలంగాణ కేబినెట్ నుంచి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలనే అంశంపై ప్రతిపక్ష బీఆర్‌ఎస్ నాయకత్వం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఒక బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలిగించాల నుకోవడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనకు నిరసనగా నారాయణపేట జిల్లా కోస్గిలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన 'బీఆర్ఎస్ రైతు గర్జన' సభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు నిత్యం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా బహిరంగంగానే మాట్లాడుతున్నారని, కానీ కేవలం ఓ బీసీ మహిళా నాయకురాలిని మాత్రమే లక్ష్యంగా చేసుకుని పదవి నుంచి తొలగించడం కాంగ్రెస్ వైఖరికి అద్దంపడుతోందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. సొంత పార్టీ మంత్రుల్లో కొందరికి ఒక న్యాయం, కొండా సురేఖకు మరొక న్యాయమా? అని నిలదీశారు. మాత్రం ఇంత కఠినంగా వ్యవహరించడం వెనుక బీసీ వ్యతిరేక ధోరణి ఉందని ధ్వజమెత్తారు.

# శంకుస్థాపనలకే పరిమితమైన బీటీ రోడ్ల నిర్మాణాలు..

- దోమ మండలంలో అడుగు ముందుకు పడని అభివృద్ధి.
- సొంత మండలంలోనే ఎమ్మెల్యే నిర్లక్ష్యం..
- బీజేపీ మాజీ అధ్యక్షులు రామ్‌రెడ్డి ఆగ్రహం..





అభివృద్ధి మంత్రం జపించే పాలకులు, కేవలం శంకుస్థాపనలు, ప్రకటనలకే పరిమితమవుతున్నార నడానికి వికారాబాద్ జిల్లా దోమ మండలమే ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలు కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో పనుల ఊసే లేదని స్థానిక నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.?స్థానిక ఎమ్మెల్యే సొంత దోమ మండలం లోనే అభివృద్ధి జాడ కరువైందని, ఇక మిగతా నియోజకవర్గాన్ని ఏం ఉద్ధరిస్తారంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయని దోమ మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు రామ్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. ?దోమ మండల కేంద్రం నుంచి ఐనాపూర్, మల్లేపల్లి, దిస్సంపల్లి, మోత్కూరు మార్గాలు అలాగే గడిసింగా పూర్ నుంచి రంగారెడ్డిపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మిస్తామని గొప్పలు చెప్పారు. ఇక దోర్నాల్ పల్లి నుంచి దొంగ ఎనికేపల్లి వరకు ప్రతి రోడ్డును అభివృద్ధి చేస్తామని, ఇందుకోసం భారీగా నిధులు మంజూరు చేయించామని ఘనంగా ప్రచారం చేసుకున్నారు.?ఇందులో భాగంగానే 2025 అక్టోబర్ 13వ తేదీన పలు ప్రాంతాల్లో శిలాఫలకాలను ఏర్పాటు చేసి ఘనంగా పనులను ప్రారంభించారు. కానీ, నాటి నుంచి నేటి వరకు అక్కడ తట్టెడు మట్టి కూడా తీయలేదని, కేవలం హంగు ఆర్భాటాలకే ప్రాధాన్యతనిచ్చి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని

?కోట్ల రూపాయల నిధులను శంకుస్థాపనలకే అంకితం చేశారంటూ స్థానిక ఎమ్మెల్యే తీరుపై రామ్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు గుప్పించారు. మండల కాంగ్రెస్ నాయకుల పనితీరు ముక్కోటిగా మారిందని, నియోజకవర్గంలో జరుగుతున్న అస్తవ్యస్త అభివృద్ధిపై మండల స్థాయి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనీసం నోరు మెదపక పోవడం ఏంటని ఆయన నిలదీశారు. స్వంత మండలంలోనే రోడ్ల పరిస్థితి దయనీయంగా మారితే, ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ?ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. కేవలం శంకుస్థాపనలకే పరిమితమైన రోడ్ల పనులను వెంటనే ప్రారంభించి, ప్రజల రాకపోకల ఇబ్బట్లు తొలగించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# చెల్లాపూర్ పాఠశాలలో కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**కుల్కచర్ల, సెప్టెంబర్ 4 ( తెలంగాణ దైలి న్యూస్ ) :**
చిరునవ్వుల చిలిపి కృష్ణుడు... వెన్నెల పంచే గోపికల అల్లరితో వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం శుక్రవారం వేడుకల వేదికగా మారిపోయింది. పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల దివ్య రూపధారణలతో పాఠశాలకు విచ్చేసి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. నెగ్గలి నెమలి పింఛాలు, తళతళలాడే పీతాంబరాలు, చేతిలో వెన్న కుండలతో చిన్నారి కృష్ణులు చేసిన అల్లరి కంటతడి పెట్టించేంత ముద్దుగా ఉంది.

**– కృష్ణాష్టమి విశిష్టతను వివరించిన ఉపాధ్యాయులు**
ఈ వేడుకల సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తుప్పలి ఆనంద్ కుమార్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ... శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కృష్ణుడు చూపిన ధర్మ మార్గం, భగవద్గీత ద్వారా మానవాళికి అందించిన నిత్యసత్యాలు, జీవితంలో ఎదురయ్యే కష్టాలను చిరునవ్వుతో ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులకు సులభమైన ఉదాహరణలతో తెలియజేశారు. చెడుపై మంచి సాధించే విజయానికి శ్రీకృష్ణుడి జీవితమే నిదర్శనమని ఉపాధ్యాయులు కొనియాడా రు. ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలుచిన్నారులు అత్యంత ఉత్సాహంతో నృత్యాలు, పాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అందరి ప్రశంసలు అందుకున్నారు. వారి ప్రతిభ చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మురిసిపోయారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దస్తయ్య, స్కానిజర్ బాలయ్య, చందులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు తిరుపతమ్మ, అంజిలమ్మ, గున్నమ్మ, సత్యమ్మ, లక్ష్మణరావు, లక్ష్మమ్మ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నమ్మించి మోసం చేసిన దగా కోరు కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ 1000 రోజుల విధ్వంస పాలనపై బీఆర్ఎస్ చార్జ్‌షీట్
- కాంగ్రెస్ పాలనపై మాజీ ఎమ్మెల్యే ఘాటు విమర్శలు






**కొందుర్గ్, సెప్టెంబర్ 4 ( తెలంగాణ దైలి న్యూస్ ) :**
కాంగ్రెస్ పార్టీ పాలనలో తెలంగాణ వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలోకి పడిపోయిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్నదాతలను ఆ ప్రభుత్వం నిలువునా మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొందుర్గ్ మండల కేంద్రంలోని జి.ఎం. పటేల్ గార్డెన్‌లో ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వ్యవసాయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పార్టీ చార్జ్ షీట్ విడుదల చేశారు.?ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. వరంగల్ డిక్లరేషన్ పేరిట రైతులకు ఇచ్చిన గొప్ప హామీలన్నింటినీ గాలికి వదిలేసి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. ఎన్నికల ముందు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఆ హామీని నీరుగార్చి రైతులను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ హయాంలో అందించిన 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రస్తుతం కనీసం పది గంటల విద్యుత్ కూడా సరిగ్గా అందక రైతులు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
?అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామన్న హామీని కేవలం మాటలకే పరిమితం చేసి, ఆచరణలో మోసం చేశారని ఎద్దేవా చేశారు. గిట్టుబాటు ధర లేక, సకాలంలో కొనుగోలు కేంద్రాలు తెరవక రైతులు రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతన్నలకు నేటికీ పంటల బీమా పరిహారం అందలేదన్నారు. హామీలు కొండంత... అమలు శూన్యం అన్నట్లుగా కాంగ్రెస్ పాలన సాగిందని దుయ్యబట్టారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని, అన్నదాతలకు అండగా నిలిచి వారి హక్కుల కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత తీవ్రం చేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న రైతు ప్రయోజనాలన్నింటినీ ప్రభుత్వం వెంటనే తక్షణమే పరిష్కరించ –లని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సందని గడ్డ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



**కుల్కచర్ల, సెప్టెంబర్ ( తెలంగాణ దైలి న్యూస్ ) :**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఎస్సీ (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్) కాలనీ సందని గడ్డ ప్రభుత్వ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా, కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా శ్రీకృష్ణుని నామస్మరణతో, భక్తిభావంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ తదితర పౌరాణిక వేషధారణలతో అలరించారు. చిన్నారుల అలంకరణలు, వారి ముద్దుముద్దు మాటలు, నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టి శ్రీకృష్ణుని లీలలను స్మరించుకున్నారు.

**– ?శ్రీకృష్ణుని విశిష్టతను వివరించిన ఉపాధ్యాయులు**
?ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులనుద్దేశించి శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను వివరంగా తెలియజేశారు. శ్రీకృష్ణ పరమాత్ముడు భగవద్గీత ద్వారా మానవాళికి అందించిన సందేశాన్ని, ధర్మ మార్గంలో నడవాల్సిన అవవిధాన్ని వివరించారు. కృష్ణుని బాల్య లీలలు, గోపికలతో చెలిమి, దుష్ట శిక్షణ – శిష్ట రక్షణ వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా చెప్పి, బాలలు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ?ఈ వేడుకల విజయవంతం వెనుక ఉపాధ్యాయులు, గ్రామస్థుల సహకారం ఎంతో ఉంది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు భాగ్యమ్మ, ఉపాధ్యాయు లు రాజా గౌడ్, శేఖర్, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అలాగే కాలనీవాసులు పాల్గొన్నారు.

# పరిగిలో ఘనంగా పి.ఆర్.టి.యు నూతన కార్యవర్గ ఎన్నిక

**పరిగి, సెప్టెంబర్ 4 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మి బ్యాంక్వెట్ హాల్‌లో బుధవారం సాయంత్రం పి.ఆర్.టి.యు మండల శాఖ ఆధ్వర్యంలో 2026–2028 విద్యా సంవత్సరాలకు నూతన కమిటీని ఎన్నుకునే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుగ్గయ్య, ప్రధాన కార్యదర్శి రాకేష్‌ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పి.ఆర్.టి.యు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ?ఈ సందర్భంగా పరిగి మండల ప్రధాన కార్యదర్శి వార్ల రాకేష్ గత రెండు విద్యా సంవత్సరాల కార్యదర్శి నివేదికను సభలో సమర్పించగా, రాష్ట్ర, జిల్లా, మండల మరియు ప్రాథమిక సభ్యులందరూ దానిని ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం నూతన కార్యవర్గ ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే పి.ఆర్.టి.యు నిరంతరం శ్రమిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సి.పి.ఎస్ రద్దు, పి.ఆర్.సి అమలు, హెల్త్ కార్డ్స్ మంజూరు తదితర అంశాల్లో ప్రభుత్వం చేస్తున్న జాప్యం సరికాదన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిగిలి శ్రీపాల్ రెడ్డి ఇందిరా పార్క్ వేదికగా స్పష్టం చేసిన




విధంగా ప్రభుత్వం వెంటనే పి.ఆర్.సిని అమలు చేయాలని ఆయన పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో పరిగి మండల శాఖ నూతన అధ్యక్షులుగా మంచనపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా ఎం.డి. ఉస్మాన్ అలీ, ప్రధాన కార్యదర్శిగా డి. మనోహర్, అసోసియేట్ అధ్యక్షులుగా సుధాకర్, తస్లీమా, సంధ్య రాణి, ఉపాధ్యక్షులుగా మహేందర్, రాకేష్, కార్యదర్శులుగా రమేష్, మహేందర్ తదితరులతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని, రాష్ట్ర, జిల్లా కమిటీల మార్గదర్శకాలకు అనుగుణంగా సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ?ఈ కార్యక్రమంలో పరిగి మండల విద్యాధికారి అంజయ్య, బొంరస్‌పేట్ మండల విద్యాధికారి, జి.హెచ్.ఎం జిల్లా అధ్యక్షులు హరిలాల్, జి.హెచ్.ఎంలు సుభాస్, వెంకటేశం, లాల్యా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామాంజనేయులు, వెంకటయ్య, గోపాల్, రాష్ట్ర కార్యదర్శులు బాల్‌రాజు, ప్రకాష్, రాజశేఖర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి ?అలాగే జిల్లా నాయకులు ఆదిశంకర్, తావుర్య, రాజేష్ రాథోడ్, ఇబ్రహీం, ప్రభాకర్ రెడ్డి, సాయిలు, జైపాల్ రెడ్డి, శ్రీకాంత్, శీనయ్య, భీమయ్య, నర్సిములు, శ్రీనివాస్, మండల అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ ప్రసాద్ హాజరయ్యారు. పూడూర్ మండల అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి ముకుంద రెడ్డి, దోమ మండల అధ్యక్షులు కేశవులు, కుల్కచెర్ల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజు, బొంరస్‌పేట్ అధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి శశి, వికారాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డితో పాటు వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమ విజయోత్సాహాన్ని నింపారు.

# 'రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకుడి'గా తమ్మిశెట్టి శ్రీనివాస్..!

**కారేపల్లి, సెప్టెంబర్ 3:** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ తమ్మిశెట్టి శ్రీనివాస్ 'రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడి'గా ఎంపికయ్యారు. చరిత్ర సబ్జెక్టు బోధించే శ్రీనివాస్ ప్రతిభను గుర్తించిన తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆయన పేరును రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా సిఫార్సు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన సేవలను గుర్తించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్. విజయకుమారి తెలిపారు. శ్రీనివాస్‌కు ఈ గౌరవం లభించడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.చరిత్ర అధ్యాపకుడిగా విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంతో పాటు, విద్యారంగంలో పలు కీలక బాధ్యతలను శ్రీనివాస్ సమర్థంగా నిర్వహించారు. టెక్స్ట్‌బుక్ రైటర్‌గా, మాస్టర్ ట్రైనర్‌గా, డిజిటల్ కంటెంట్ రూపకల్పనలో ఆయన విశేషంగా సేవలందించారు. ప్రతి సంవత్సరం చరిత్ర సబ్జెక్టులో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా బోధన అందించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఆయన వద్ద విద్యనభ్యసించిన అనేక మంది విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు సాధించారు. తన బోధన ద్వారా కొన్ని వందల మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించేలా మార్గనిర్దేశం చేసిన ఘనత శ్రీనివాస్‌కు దక్కింది.విద్యార్థులన పరీక్షలకు సిద్ధం చేయడమే కాకుండా, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. 2009లో స్కూల్ అసిస్టెంట్‌గా జిల్లా స్థాయిలో టాప్ ర్యాంకర్ అయిన శ్రీనివాస్.. అనంతరం 2012లో చరిత్ర సబ్జెక్టులో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. విద్యా బోధనలో కొత్త ఒరవడిని కొనసాగించిన ఆయన ఇప్పుడు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు.

# మహిళ పాముకాటుతో చికిత్స పొందుతూ మృతి



**నర్వ, 03 సెప్టెంబర్ :** మండల కేంద్రానికి చెందిన గొల్ల మహేశ్వరి పాము కాటుతో మృతి చెందిన సంఘటన నర్వ మండల కేంద్రము చోటుచేసుకుంది మహేశ్వరి వయసు(24) ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు సంతానం మహేశ్వరి గత రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి రెండు గంటల సమయంలో మహేశ్వరి ఏదో కొరికిందని భర్తకు తెలపగా భర్త గమనించి పాముకాటు వేసిందని గమనించి భర్త నర్వ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మహేశ్వరికి మెరుగైన చికిత్స కోసం మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 లో తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# విద్యార్థినిని లెక్చరర్ తీసుకెళ్లిన ఘటనపై విచారణకు డిమాండ్

**హాస్టల్ సిబ్బంది, కళాశాల యాజమాన్యం తీరుపై పలు అనుమానాలు**



**ఆదోని, 03 సెప్టెంబర్ :**
స్థానిక విశ్వనారాయణ వొకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ఓ విద్యార్థినిని అదే కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్ తల్లిదండ్రుల అనుమతి లేకుండా రాత్రి సమయంలో ద్విచక్రవాహనంపై ఎమ్మిగనూరుకు తీసుకెళ్లి, ఓ గదిలో ఉంచి దాడి చేసినట్లు బాధితురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.బాధిత విద్యార్థిని రాత్రి సుమారు 8 గంటల సమయంలో లెక్చరర్‌తో కలిసి వెళ్లి, మరుసటి రోజు తిరిగి వచ్చిన అనంతరం తీవ్ర భయాందోళనకు గురై తన తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా జరిగిన విషయాన్ని తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. అనంతరం తల్లిదండ్రులు సంబంధిత లెక్చరర్‌ను ప్రశ్నించినట్లు, ఈ సందర్భంగా జరిగిన ఘటనకు సంబంధించిన దృశ్యాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది.అయితే, కళాశాల పక్కనే బాలికల బీసీ హాస్టల్ ఉన్నప్పటికీ విద్యార్థిని రాత్రి సమయంలో హాస్టల్ నుంచి బయటకు వెళ్లే పరిస్థితి ఎలా ఏర్పడిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. హాస్టల్ వార్డెన్, సిబ్బంది పర్యవేక్షణ ఏమైంది? విద్యార్థినుల భద్రతకు సంబంధించి కళాశాల యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది? అనే ప్రశ్నలు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నుంచి వినిపిస్తున్నాయి.విద్యార్థినులు రాత్రి సమయం వరకు కళాశాల కార్యాలయంలోనే ఉండాల్సిన పరిస్థితులు ఉంటే, వాటిపై కూడా అధికారులు సమగ్రంగా విచారణ చేయాలని పలువురు కోరుతున్నారు.ఈ ఘటనపై పోలీసులు, జిల్లా విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని, విద్యార్థినుల భద్రతకు సంబంధించి హాస్టల్ నిర్వహణ, కళాశాల యాజమాన్యం బాధ్యతలను పరిశీలించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేసి, అందుబాటులో ఉన్న సీసీ కెమెరా దృశ్యాలు, హాస్టల్ రికార్డులు తదితర ఆధారాలను పరిశీలించి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నాగలాపురంలో స్వయంగా పారిశుద్ధ్య పనులు చేపట్టిన బీజేపీ నాయకుడు!!!



**ఆదోని, 03 సెప్టెంబర్ :** ఆదోని మండలం నాగలాపురంలో గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ బీజేపీ నాయకుడు రాఘవేంద్ర గురువారం ప్రత్యేక సేవా కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్త, ఆకులు, వ్యర్థాలను తొలగిస్తూ ఆయన స్వయంగా పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు.గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా స్థానికులకు అవగాహన కల్పించారు. ప్రజా సేవే లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, గ్రామ అభివృద్ధికి ఇలాంటి సేవా పనులు ఎంతో దోహదపడతాయని స్థానికులు కొనియాడారు.

# వెయ్యి రోజుల పాలనలో రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన...
- ఎరువులు లేక, కరెంట్ కోతలతో అల్లాడిన రైతులు
- కాంగ్రెస్ నిర్లక్ష్యపు పాలనపై మండిపడ్డ

**- మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**





**కుల్కచర్ల, సెప్టెంబర్ 4 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా రైతులను మోసగించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను తీవ్రంగా ఎండగట్టారు.ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం రైతులకు ఎన్నో గొప్ప హామీలు ఇచ్చి, నేడు వారిని నిండా ముంచిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఎకరానికి పదిహేను వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక ఆ పథకానికి కోత పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటివరకు రైతు భరోసా నిధులను పూర్తిగా జమ చేయకుండా అన్నదాతలను మోసం చేస్తోందని ఆరోపించారు. ?వ్యవసాయ పనుల సమయంలో రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బ్లాక్ మార్కెట్లో ఎరువులు కొనుగోలు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించిందని ధ్వజమెత్తారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు తమ పంటను అమ్ముకోవడానికి రోజుల తరబడి రోడ్లపై పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.సంపూర్ణ రుణమాఫీ చేస్తామని చెప్పి, ఆంక్షల పేరుతో అర్హులైన సగం మంది రైతులకు కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా నట్టేట ముంచారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయానికి ఇరవై నాలుగు గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ అందిస్తే, కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాత రోజులు వచ్చి కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే దుస్థితి ఏర్పడిందని తెలిపారు.?రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు, నేడు అన్నదాతల కష్టాలను పట్టించుకోవడం లేదని, వెయ్యి రోజుల్లో రైతుల కోసం ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. రైతుల ఉసురు తగిలి ఈ ప్రభుత్వం పతనం కావడం ఖాయమని, ప్రజల మరియు రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని కొప్పుల మహేష్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఫరూక్‌నగర్ మండల 8వ మహాసభ.

**- నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా గణేష్, అనిల్ ఎన్నిక**



**షాద్‌నగర్, సెప్టెంబర్ 4 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ఫరూక్‌నగర్ మండల 8వ మహాసభను సుమారు 200 మంది విద్యార్థుల భాగస్వా మ్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహన్, కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ముందుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహన్ జెండా ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు బుద్ధుల జంగయ్య, ఎం. శ్రీను మాట్లాడుతూ... దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న ఈ సంఘానికి గొప్ప చరిత్ర ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యను వ్యాపారం చేసేలా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను ప్రోత్సహించడం తగదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని, ముఖ్యంగా జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యా రంగాన్ని కాపాడుకోవడానికి విద్యార్థులు ఐక్యం గా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభలో భాగంగా విద్యార్థుల సమస్యలు భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, ఫరూక్‌నగర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గణేష్, కార్యదర్శిగా అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం. సాయిలతో పాటు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, గర్ల్స్ కన్వీనింగ్ కమిటీ సభ్యులు మరియు 25 మంది మండల కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. ?నూతనంగా ఎన్నికైన కమిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి, మండలంలో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు కే. శివకుమార్, ఆకాష్, నాయకులు సాయి, శ్రీను, వైష్ణవి, శ్రీజ, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ పోరుబాట





**?నవాబుపేట, సెప్టెంబర్ 4 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇది పూర్తిగా మోసపూరిత పాలన అని బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సింలు అధ్యక్షతన 'పోరుబాట – రైతు గర్జన' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు మాజీ మంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.?గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి, అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అమలు కాని హామీలతో దొడ్డిదారిన అధికారంలోకి వచ్చారని లక్ష్మారెడ్డి విమర్శించారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్, తాగు, సాగునీరు. అందించలేకపో యారని గుర్తుచేశారు. కేసీఆర్ పాలనలో రైతులు, మహిళలు ఏ ఒక్క వర్గం బాధపడకుండా సంతోషంగా ఉన్నారని, కానీ నేడు కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ?రైతులకు రైతుభూమి, రైతు భీమా, వృద్ధులకు పెన్షన్లు ఇవ్వడం కూడా ప్రస్తుత ప్రభుత్వానికి చేతకావడం లేదని ఆక్షేపించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టారని, కాంగ్రెస్ నాయకులకు ప్రజల కంటే పదవులపైనే మోజు ఎక్కువగా ఉందని విమర్శించారు. రాబోయే రెండు సంవత్సరాలలో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అవినీతి, దగా పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. మండల నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు రవీందర్ రెడ్డి, ఇందిరా దేవి, కాట్రావత్ మోహన్ నాయక్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విస్లావత్ చందర్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్, నాయకులు నాగిరెడ్డి, రఘు గుప్త, రాజు, సేవ్యా నాయక్, చెన్నయ్య, తాహెర్, మెండే అంజయ్య, యూత్ అధ్యక్షుడు మండే శ్రీనివాస్, అలాగే పలువురు మండల సర్పంచులు, ఉప సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పరిగి వ్యవసాయ శాఖలో అధికారుల నిర్లక్ష్యం.

**- ఆలస్యంగా వచ్చి సంతకం చేసి వెళ్లిన ఏడీఏ**

**పరిగి, సెప్టెంబర్ 4 ( తెలంగాణ డైలి న్యూస్ ):**
రైతుల సమస్యలను పరి ష్కరించాల్సిన వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారుల తీరు విమర్శలకు దారితీస్తోంది. పరిగి వ్యవసాయ శాఖ ఏడీఏ విధులకు సక్రమంగా హాజరు కావడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సెప్టెంబర్ 3న మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కార్యాలయానికి వచ్చిన ఏడీఏ, హాజరు పత్రంలో సంతకం చేసి వెంటనే వెళ్లిపోయినట్లు సమాచారం. కార్యాలయ వేళల్లో రైతులకు అందుబాటులో ఉండాల్సిన అధికారి, ఇలా ఆలస్యంగా వచ్చి కేవలం సంతకం పెట్టి వెళ్లడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?విత్తనాలు, ఎరువులు, పంటల సమస్యలు, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీల గురించి మార్గదర్శకం చేయాల్సిన అధికారులు కార్యాలయంలో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే కేవలం హాజరు పత్రంలో సంతకం చేయడమేనా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, ఏడీఏ హాజరు వివరాలు పరిశీలించి విచారణ జరపాలని రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన వ్యవసాయ శాఖ కార్యాలయంలో



అధికారుల తీరు విమర్శలకు దారితీస్తోందని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ఆర్పీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా జనగాం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. పరిగి వ్యవసాయ శాఖ ఏడీఏ విధులకు సక్రమంగా హాజరు కావడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయన్నారు. సెప్టెంబర్ 3న మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కార్యాలయానికి వచ్చిన ఏడీఏ, హాజరు పత్రంలో సంతకం చేసి వెంటనే వెళ్లిపోయినట్లు సమాచారం ఉందని ఆయన తెలిపారు. కార్యాలయ వేళల్లో రైతులకు అందుబాటులో ఉండాల్సిన అధికారి, ఇలా ఆలస్యంగా వచ్చి కేవలం సంతకం పెట్టి వెళ్లడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పంటల సమస్యలు, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీల గురించి మార్గదర్శకం చేయాల్సిన అధికారులు కార్యాలయంలో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే కేవలం హాజరు పత్రంలో సంతకం చేయడమేనా అని రైతులు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, ఏడీఏ హాజరు వివరాలు పరిశీలించి సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని, జిల్లా స్థాయి అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జనగాం వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో వ్యవసాయం విధ్వంసం : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు, సెప్టెంబర్ 03** కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం పూర్తిగా విధ్వంసమైందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్ లో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసం చేసిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రుణమాఫీ పేరుతో రైతులను నమ్మించి మోసం చేశారని, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. 33 నెలల కాంగ్రెస్ పాలనలో రూ. 4.5 లక్షల కోట్ల అప్పు చేశారని, అయినా రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. సాగునీటి విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేసిందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెన్నాచేడ్ గ్రామాభివృద్ధికి ఎంపీ నిధులు

**- శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం దగ్గర నూతన బోరు ఏర్పాటు**

**గండీడ్, సెప్టెంబర్ 4 ( తెలంగాణ డైలి న్యూస్ ):**
చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మండల పరిధిలోని వెన్నాచేడ్ గ్రామానికి మంజూరైన నాలుగు కొత్త బోర్‌వెల్స్‌లో భాగంగా మొదటి బోరు తవ్వకం గురువారం విజయవంతంగా పూర్తయింది. బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ప్రత్యేక చొరవతో గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ఈ బోరు తవ్వించారు. ఇందులో సుమారు రెండున్నర ఇంచుల నీరు సమృద్ధిగా పడటంతో కాలనీవాసులు, గ్రామ ప్రజలు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. ఈ బోరు వల్ల ఎస్సీ కాలనీలో నీటి ఇబ్బందులు పూర్తిగా తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా వెన్నాచేడ్ గ్రామాభివృద్ధికి నాలుగు బోర్లను కేటాయించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి, పనులను దగ్గరుండి పర్యవేక్షి స్తున్న డాక్టర్ వెన్న ఈశ్వరప్పకు గ్రామస్తులు, కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన బోర్ల తవ్వకం ప్రక్రియను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని బిజెపి నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవికాంత్ రెడ్డి, గ్రామ కార్యదర్శి చెన్నకేశవులు, గ్రామ పెద్దలు శివ మల్లప్ప, జి.



రాములు, నరేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామ్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శి మల్కయ్య, మాజీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బాలయ్య, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాములు, మాజీ ఎంపీటీసీ రేణుక దశరథ్, వార్డు సభ్యులు ఆంజనేయులు, నరేష్, శంకర్, బిజెపి నాయకులు రాములు, జ్ఞానేశ్వర్, నరేందర్, గోపాల్, శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, వెంకటేష్, అభినందన్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే




**పెబ్బేరు, సెప్టెంబర్ 03 :** తెలంగాణ మోడల్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తకోట సీఐ ఓడీ రమేష్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాన్ని శ్రద్ధగా వినాలని, మద్యం, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆన్ లైన్ లో వచ్చే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయరాదని, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. తూర్పింటి నరేష్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైందని, ఈ దశలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని, చదువే ఆయుధమని, చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, పీడీ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి.

**- గ్రామ సర్పంచ్ బోయ అశోక్**

**కొందుర్గు, సెప్టెంబర్ ( తెలంగాణ డైలి న్యూస్ )**
: కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, పోషకాహారం తల్లీబిడ్డల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని "గర్భిణీ ఆహ్వానం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలను అంగన్‌వాడీ కేంద్రానికి ఆహ్వానించి, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య జాగ్రత్తలు, పరిశుభ్రత, వైద్య పరీక్షల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలకు సరైన పోషకాహారం అందించడం, రక్తహీనతను నివారించడం, తల్లి శిశువు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు పోషకాహార సేవలు అందించడం జరుగుతుంది. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యం మాత్రమే



కాకుండా కడుపులో పెరుగుతున్న శిశువు ఎదుగుదలకు కూడా పోషకాహారం ఎంతో అవసరం. ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, పాలు, గుడ్లు, పండ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అమలవుతున్న ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం కింద అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీ మరియు బాలింతలకు ఒక పూర్తి పోషకాహార భోజనం అందించే విధానం ఉంది. ఇందులో బియ్యం, పప్పు, కూరగాయలు, గుడ్డు పాలు వంటి ఆహార పదార్థాలు ఉంటాయని సర్పంచ్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు అంగన్వాడీ చైర్మన్ పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్, ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి, సెక్రెటరీ అరుణ, వార్డు సభ్యులు మరాటి సురేష్, డబ్బు రాకేష్, కాషా యాదయ్య, విద్యాసాగర్ సునీత, కర్రోల్ల సరిత, పద్మమ్మ, అంగన్వాడీ టీచర్ కాషా, మాధవి, గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఎంపీపీఎస్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**పెబ్బేరు, సెప్టెంబర్ 03**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెంచువాడలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ చేయించి ఆకట్టుకునే నృత్యాలు చేయించారు. అనంతరం విద్యార్థులందరూ కలిసి ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడిగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న రాములు, ఉపాధ్యాయులు కృష్ణవేణి, పుష్పవతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల్లో ప్రధాని మోదీ ఫోటో ముద్రించాలి - బీజేపీ డిమాండ్

**పరిగి, సెప్టెంబర్ 4 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటోను తప్పనిసరిగా ముద్రించాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పరిగి పట్టణ, మండల శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం పరిగి తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశంలోని పేద ప్రజలకు ప్రతి నెలా బియ్యాన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తోందని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ వాస్తవాలను కప్పిపుచ్చి, కేంద్రం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని సైతం తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు మాత్రమే ముద్రించి, కేంద్ర పథకానికి తగిన గుర్తింపు ఇవ్వకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం పథకానికి సంబంధించిన అధికారిక గుర్తింపును, ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను స్మార్ట్ రేషన్ కార్డులపై ముద్రించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలపై పారదర్శకత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ అధ్యక్షులు గుండెపల్లి బాలకృష్ణ రెడ్డి,



మండల రూరల్ అధ్యక్షురాలు అనసూయ, అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కేశవులు, మహిళా నాయకురాలు అనూష బాబ్జీ, మరియు రాంరెడ్డి, ముకుంద నాగేశ్వర్, రాఘవేంద్ర, హరి కృష్ణ, డి. ఆంజనేయులు, దోమ రమేష్, కోళ్ల నరసింహ, ఎస్.పి. శ్రీనివాస్, సురేష్, కుమార్, భీమయ్య, శివకుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీలంక నుంచి భారత్‌కు మారిన మెగా టోర్నీ.. మహిళల ఛాంపియన్స్ ట్రోఫీకి వేదిక ఖరారు

మహిళల క్రికెట్ చరిత్రలోనే తొలిసారి జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కాయి. రాజకీయ జోక్యం కారణంగా శ్రీలంక నుంచి ఈ హక్కులను రద్దు చేసిన ఐసీసీ, ఈ చారిత్రాత్మక టోర్నీ నిర్వహణను భారత్‌కు అప్పగించింది. 2027 ఫిబ్రవరిలో ఈ ధమాకా క్రికెట్ సమరం జరగనుంది. ఐసీసీ నిబంధనల ప్రకారం ఏ దేశపు క్రికెట్ బోర్డులోనూ ప్రభుత్వ లేదా రాజకీయ జోక్యం ఉండకూడదు. ప్రస్తుతం శ్రీలంక క్రికెట్ బోర్డును అక్కడ ప్రభుత్వం నియమించిన తాత్కాలిక కమిటీ నిర్వహిస్తోంది. ఇది అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనలకు స్పష్టమైన ఉల్లంఘన కావడంతో లంక నుంచి ఆతిథ్య హక్కులను రద్దు చేస్తూ ఐసీసీ బుధవారం సంచలన ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్, సౌతాఫ్రికా పోటీ పడినప్పటికీ అంతిమంగా ఆతిథ్య అవకాశాన్ని భారత్ కైవసం చేసుకుంది.వేదికలు, టోర్నీ నిర్వహణ వివరాలుతొలిసారిగా టీ20 ఫార్మాట్‌లో జరగనున్న ఈ టోర్నీకి వడోదరా, ముంబై నగరాలు వేదికలుగా మారనున్నాయి. ముంబైలోని చారిత్రాత్మక బ్రబౌర్న్ స్టేడియంలో ప్రధాన మ్యాచ్‌లు జరగనున్నాయి. 2027 ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 28 వరకు రెండు వారాల పాటు ఈ టోర్నీ జరగనుంది. ఐసీసీ మహిళల టీ20 ర్యాంకింగ్స్ ఆధారంగా అగ్రస్థానంలో ఉన్న 6 దేశాలు ఈ సమరంలో తలపడనున్నాయి.



రంగుల కలలా మారనున్న రౌండ్ రాబిన్ సమరంఈ టోర్నీలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, శ్రీలంక, న్యూజిలాండ్, సౌతాఫ్రికా జట్లు పాల్గొననున్నాయి. రౌండ్ రాబిన్ పద్ధతిలో లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. అంటే ప్రతి జట్టు మిగతా 5 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. మ్యాచ్‌ల పూర్తి టైమ్‌టేబుల్, షెడ్యూల్ వివరాలను త్వరలోనే ఐసీసీ అధికారికంగా ప్రకటించనుంది.భారత మహిళల జట్టుకు దక్కిన సువర్ణావకాశం2025 చివరిలో సొంత గడ్డపై జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఛాంపియన్‌గా నిలిచిన భారత మహిళల జట్టుకు ఇది మరో గొప్ప అవకాశం కానుంది. స్వదేశీ అభిమానుల ప్రోత్సాహంతో తొలిసారి జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుని చరిత్ర సృష్టించాలని భారత్ పట్టుదలతో ఉంది. టి20 ప్రపంచకప్ జరిగిన ఏడాదికే మరో ఐసీసీ మెగా టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వడం క్రికెట్ అభిమానుల్లో తీవ్ర ఉత్సాహాన్ని నింపుతోంది. సొంత గడ్డపై జరగనున్న ఈ తొలి ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ భారత మహిళల క్రికెట్‌కు కొత్త ఊపునివ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# క్రెడిట్ కార్డు ఉండి యాక్టివేట్ చేసుకోకపోతే యాన్యువల్ ఫీజు చెల్లించాల్సిందేనా..?

ఇప్పటి పరిస్థితుల్లో క్రెడిట్ కార్డు ప్రతీఒక్కరూ వాడుతున్నారు. ఎవరి చేతుల్లో చూసినా ఈ కార్డు అనేది ఉంటుంది. ఆఫర్లు, డిస్కౌంట్స్, క్యాష్ బ్యాక్, రివార్డ్ పాయింట్స్ కోసం చాలామంది వాడుతూ ఉంటారు. కొంతమంది క్రెడిట్ కార్డు తీసుకున్నా వాడకుండా అలాగే ఉంచుకుంటారు. క్రెడిట్ కార్డు వాడకపోతే ఏమవుతుంది..? వాడకపోయినా యాన్యువల్ ఫీజు చెల్లించాల్సిందేనా..? ఈ విషయాలు ఇప్పుడు చూద్దాం.కొంతమంది క్రెడిట్ కార్డు తీసుకున్న తర్వాత దానిని యాక్టివేట్ చేసుకోరు. అలాగే తమ వద్ద ఉంచుకుంటారు. ఇలా చేయడం వల్ల యాన్వువల్ ఫీజులు చెల్లించారా.. ఇతర కార్డు ఛార్జీలు కూడా కట్ అవుతాయా అనే అనుమానం చాలామందికి ఉంటుంది. కార్డు యాక్టివేట్ చేయకపోతే క్రెడిట్ ఫెసిలిటీ యాక్టివేట్ అవుతుంది. క్రెడిట్ కార్డు వాడకపోయినా క్రెడిట్ యాడ్ అవుతుంది.
కొంతమంది క్రెడిట్ కార్డు తీసుకున్న తర్వాత దానిని యాక్టివేట్ చేసుకోరు. అలాగే తమ వద్ద ఉంచుకుంటారు. ఇలా చేయడం వల్ల యాన్వువల్ ఫీజులు చెల్లించారా.. ఇతర కార్డు ఛార్జీలు కూడా కట్ అవుతాయా అనే అనుమానం చాలామందికి ఉంటుంది. కార్డు యాక్టివేట్ చేయకపోతే క్రెడిట్ ఫెసిలిటీ
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. క్రెడిట్ కార్డు పొందిన వ్యక్తి నుంచి బ్యాంకులు అనుమతి తీసుకోవాలి. అనంతరం కార్డును యాక్టివేట్ చేయాలి. క్రెడిట్ కార్డు పొందిన వ్యక్తి నుంచి ఎలాంటి అనుమతి




రాకపోతే కార్డును యాక్టివేట్ చేయరు. యాక్టివేట్ చేయబడ్డ కార్డు, యాక్టివేట్ చేయబడని కార్డు మధ్య అనేక తేడాలు ఉంటాయి. యాక్టివేట్ అయిన తర్వాతనే కార్డుకు క్రెడిట్ ఫెసిలిటీ అందిస్తారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. క్రెడిట్ కార్డు పొందిన వ్యక్తి నుంచి బ్యాంకులు అనుమతి తీసుకోవాలి. అనంతరం కార్డును యాక్టివేట్ చేయాలి. క్రెడిట్ కార్డు పొందిన వ్యక్తి నుంచి ఎలాంటి అనుమతి రాకపోతే కార్డును యాక్టివేట్ చేయరు. యాక్టివేట్ చేయబడ్డ కార్డు, యాక్టివేట్ చేయబడని కార్డు మధ్య అనేక తేడాలు ఉంటాయి. యాక్టివేట్ అయిన తర్వాతనే కార్డుకు క్రెడిట్ ఫెసిలిటీ అందిస్తారు.క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేసుకున్నప్పుడు మీరు దానిని వాడకపోయినా యాన్యువల్ ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు కార్డును యాక్టివేట్ చేసుకోకపోతే యాన్యువల్ ఫీజులు చెల్లించాల్సిన పని అనేది ఉండదు. దీని వల్ల నష్టం ఏమీ ఉండదని చెప్పుకోవాలి. కార్డు యాక్టివేట్ చేసుకపోయినా బ్యాంకులు మిమ్మల్ని ఒత్తిడి చేయవు.క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేసుకున్నప్పుడు మీరు దానిని వాడకపోయినా యాన్యువల్ ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు కార్డును యాక్టివేట్ చేసుకోకపోతే యాన్యువల్ ఫీజులు చెల్లించాల్సిన పని అనేది ఉండదు. దీని వల్ల నష్టం ఏమీ ఉండదని చెప్పుకోవాలి. కార్డు యాక్టివేట్ చేసుకపోయినా బ్యాంకులు మిమ్మల్ని ఒత్తిడి చేయవు.ఒకవేళ మీరు క్రెడిట్ కార్డు కలిగి ఉండి వాడకపోతే ప్రతీ ఏడాది వార్షిక ఫీజు చెల్లించాలి. కొన్ని బ్యాంకులు క్రెడిట్ కార్డు

# 31 ఫోర్లు, సిక్సర్లతో విధ్వంసం.. ఒక్క టెస్టుకు పక్కనబెడితే త్రిపుల్ సెంచరీతో సమాధానం చెప్పాడు

బంగ్లాదేశ్ క్రికెట్ చరిత్రలో సెప్టెంబర్ 2వ తేదీ నిలిచిపోతుంది. సౌతాఫ్రికలోని పోచెఫ్‌స్ట్రూమ్ మైదానంలో బంగ్లాదేశ్ ఏ జట్టు కెప్టెన్ తౌహీద్ హృదోయ్ చారిత్రాత్మక త్రిపుల్ సెంచరీతో చెలరేగాడు. విదేశీ గడ్డపై ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ బాదిన తొలి బంగ్లాదేశ్ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరిగిన రంజీ స్థాయి ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో రైట్ హ్యాండ్ బ్యాటర్ తౌహీద్ హృదోయ్ క్రీజులో పాతుకుపోయి ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెడుతూ ఏకంగా 450 బంతుల్లో త్రిపుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో 25 ఫోర్లు, 6 భారీ సిక్సర్ల సాయంతో మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. ఒక విదేశీ పర్యటనలో బంగ్లాదేశ్ బ్యాటర్ ఈ స్థాయి స్కోరు సాధించడం క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింద.బంగ్లాదేశ్ ఏ జట్టు మొదట్లోనే తీవ్ర కష్టాల్లో పడింది. ఓపెనర్లు మహముదుల్ హసన్ జోయ్, పర్వేజ్ హుస్సేన్ ఇమాన్, మహమ్మద్ నయీమ్ వికెట్లను త్వరత్వరగా కోల్పోయి జట్టు ఒత్తిడిలో కూరుకుపోయింది. ఆ క్లిష్ట సమయంలో కెప్టెన్ బాధ్యతలను తన భుజాలపై వేసుకున్న తౌహీద్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వికెట్ కీపర్ జాకిర్ అలీతో కలిసి ఐదో వికెట్‌కు 292 బంతుల్లో 151 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. జాకిర్ అలీ 94 పరుగుల వద్ద ఔటైన తృప్తిలో సెంచరీ చేజార్చుకున్నా తౌహీద్




మాత్రం ఏకాగ్రత కోల్పోలేదు.
జాకిర్ అలీ అవుటైన తర్వాత ఆల్‌రౌండర్ మహమ్మద్ సైఫుద్దీన్‌తో కలిసి ఆరో వికెట్‌కు ఏకంగా 185 పరుగులు జత చేశాడు. సౌతాఫ్రికా పేసర్ల బౌన్స్, స్వింగ్‌లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఇన్నింగ్స్‌ను కొండంత స్కోరు వైపు నడిపించాడు. గతంలో బంగ్లాదేశ్ నుంచి రకీబుల్ హసన్, తమీమ్ ఇక్బాల్ మాత్రమే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో త్రిశతకాలు సాధించారు. అయితే వారంతా స్వదేశీ పిచ్‌లపైనే ఆ ఘనత సాధించగా, విదేశీ మైదానంలో ఈ అరుదైన రికార్డు నమోదు చేసిన ఏకైక క్రికెటర్‌గా తౌహీద్ నిలిచాడు. సాధారణంగా వన్డేలు, టీ20లలో వేగంగా ఆడే అటాకింగ్ బ్యాటర్‌గా తౌహీద్ హృదోయ్‌కు మంచి గుర్తింపు ఉంది. రెడ్ బాల్ క్రికెట్‌లోనూ తనకు తిరుగులేదని ఈ మ్యాచ్ ద్వారా నిరూపించాడు. కేవలం ఒక్క టెస్ట్ మ్యాచ్ ఆడిన తర్వాతే అతడిని జాతీయ జట్టు యాజమాన్యం పక్కనబెట్టింది. ప్రస్తుతం ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో నాలుగు సెంచరీలు పూర్తి చేసుకున్న తౌహీద్, ఈ తొలి త్రిశతకంతో బంగ్లాదేశ్ ప్రధాన టెస్టు జట్టులోకి రావడానికి బలమైన దావా వేసాడు.

# మారనున్న UPI చెల్లింపు విధానం.. భారీ ప్లాన్‌కు సిద్ధమవుతున్న ఆర్బీఐ!




భారతదేశంలో యూపీఐ, ఇతర డిజిటల్ చెల్లింపుల వాడకం వేగంగా పెరిగింది. నేడు ప్రజలు క్షణాల్లో ఏ ఖాతాకైనా డబ్బు పంపే సదుపాయం ఉంది. అయితే, డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరిగినట్లే, ఆన్‌లైన్ మోసాల కేసులు కూడా పెరిగాయి. నకిలీ కాల్స్, మోసపూరిత పెట్టుబడులు, డీప్‌ఫేక్‌ల వంటి పద్ధతుల ద్వారా ప్రజలు మోసపోతున్నారు. పెరుగుతున్న ఈ కేసుల సంఖ్య దృష్ట్యా, ఆర్‌బిఐ కొత్త భద్రతా ఎంపికలను పరిశీలిస్తోంది. మరోవైపు, బ్యాంకులు చెల్లింపు అనుభవానికి ఎటువంటి ఆటంకం కలిగించకుండా భద్రతను పెంచుకోవాలని కోరుకుంటున్నాయి. అందువల్ల వారు ఆర్‌బిఐకి కొన్ని కొత్త ప్రతిపాదనలను సమర్పించారు.ప్రతి లావాదేవీకి వర్తించదు:
ప్రతి ఆన్‌లైన్ లావాదేవీపై ఒక గంట ఆలస్యం విధించడం అసౌకర్యంగా ఉంటుందని బ్యాంకులు అంటున్నాయి. దీనివల్ల డిజిటల్ చెల్లింపుల వాడకం కూడా తగ్గే అవకాశం ఉంది. దానికి బదులుగా, బ్యాంకులు కేవలం కొన్ని సందర్భాల్లో మాత్రమే మరింత నిశిత పరిశీలన కోరుకుంటున్నాయి. ప్రతిపాదన ప్రకారం, లావాదేవీ సాధారణంగా ఉంటే మునుపటిలాగే డబ్బు వెంటనే బదిలీ అవుతుంది. అయితే, సిస్టమ్ ఒక లావాదేవీని అనుమానాస్పదంగా భావిస్తే, అదనపు ధృవీకరణ కోరుతుంది.అనుమానాస్పద లావాదేవీ జరిగినప్పుడు మీరు నిజంగా ఈ డబ్బును పంపాలనుకుంటున్నారా అని అడుగుతూ మొబైల్ యాప్‌లో ఒక సందేశం కనిపించాలని బ్యాంకులు సూచించా యి. ఆ సందేశంలో వం, చీశీ అనే ఆప్షన్స్ ఉంటాయి.అని నొక్కడ ద్వారా డబ్బు తక్షణమే బదిలీ అవుతుంది.చీశీ అని ఎంచుకుంటే లావాదేవీ రద్దు అవుతుంది.ఎటువంటి స్పందన రాకపోతే సుమారు ఒక గంట తర్వాత లావాదేవీని పూర్తి చేయవచ్చు.దీంతో ఒకవేళ ఎవరైనా మోసం ప్రభావంతో డబ్బు పంపుతున్నట్లయితే అతనికి ఆలోచించడానికి కొంత సమయం దొరకవచ్చు.ఏ లావాదేవీలు తనిఖీ చేస్తారు?ఈ ప్రక్రియ ప్రతి చెల్లింపునకు వర్తించదు. బ్యాంకులు ఈ కింది వాటి వంటి అసాధారణ లావాదేవీలకు మాత్రమే హెచ్చరికలను ప్రదర్శించడానికి ఇష్టపడతాయఅర్ధరాత్రి వేళ అకస్మాత్తుగా పెద్ద మొత్తంలో డబ్బు పంపడం. కొత్త ఖాతాకు మొదటిసారిగా డబ్బు బదిలీ చేయడం.భవిష్యత్తులో ఈ పరిమితిని రూ. 20,000 నుంచి రూ. 25,000 వరకు పెంచవచ్చని కొన్ని బ్యాంకులు భావిస్తున్నాయి.
ఆన్‌లైన్ మోసాలు ఎంత వేగంగా పెరిగాయి?
డిజిటల్ చెల్లింపులు పెరగడంతో సైబర్ మోసాల కేసులు కూడా విపరీతంగా పెరిగాయి. 2021లో సుమారు 2.6 లక్షల మోసాల కేసులు నమోదవ్వగా, వాటివల్ల రూ.551 కోట్ల నష్టం వాటిల్లింది. ఈ సంఖ్య 2025 నాటికి 2.8 లక్షల కేసులకు పెరిగింది. ఈ కాలంలో మోసాల విలువ కూడా రూ.22,931 కోట్లకు పెరిగింది. ఇది ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించిన పెరుగుతున్న సైబర్ మోసాల తీవ్రతను స్పష్టం చేస్తోంది.చాలా సందర్భాలలో మోసగాళ్లు ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, నకిలీ పెట్టుబడి పథకాలు లేదా డీప్‌ఫేక్ వీడియోల ద్వారా ప్రజలను మోసగించి డబ్బు బదిలీ చేయిస్తారు. బాధితుడే స్వయంగా లావాదేవీని ప్రారంభిస్తాడు కాబట్టి, ఇటువంటి కేసులను అధీకృత పుష్ పేమెంట్ (ఆ్రూా) మోసం అని అంటారు., ఆన్‌లైన్ మోసాలను అరికట్టడంతో పాటు, డిజిటల్ చెల్లింపులు చేసేటప్పుడు సామాన్య ప్రజలు గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కోకుండా చూసే నిబంధనలను ప్రవేశపెడతారని ఆశిస్తున్నారు.

# ఐసీసీ ర్యాంకింగ్స్ వెనుక అసలు రహస్యం

ప్రతి వారం ఐసీసీ విడుదల చేసే క్రికెట్ ర్యాంకింగ్స్‌లో ఆటగాళ్ల స్థానాలు తలకిందులవ్వడం చూస్తూనే ఉంటాం. తాజాగా బుమ్రా మూడో స్థానానికి పడిపోగా ఒలీ రాబిన్సన్ టాప్-5లోకి దూసుకొచ్చాడు. అసలు ఈ ర్యాంకింగ్స్‌ను ఐసీసీ ఎలా లెక్కిస్తుందో, దీని వెనుక ఉన్న ఆ సీక్రెట్ ఫార్ములా ఏంటో తెలు సుకుందాం. అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) ప్రతివారం మహిళలు, పురుషుల క్రికెట్ విభాగాల్లో టీమ్‌లతో పాటు ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌ను ప్రకటిస్తూనే ఉంటుంది. సాధారణంగా మహిళల ర్యాంకింగ్స్ మంగళవారం, పురుషుల జాబితా బుధవారం విడుదలవుతాయి. టెస్ట్, వన్డే, టీ20 ఫార్మాట్‌లలో బ్యాటర్లు, బౌలర్లు, ఆల్‌రౌండర్ల ప్రదర్శనను నిశితంగా పరిశీలించి ఈ ర్యాంకులను కేటాయిస్తారు. జీవితకాల రికార్డుల కంటే కూడా ఆటగాళ్లు ఇటీవల కాలంలో కనబరిచిన ఫామ్‌కే ఐసీసీ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది.ర్యాంకింగ్స్ జాబితాలో ఎవరు ఉంటారు?ఐసీసీ నిబంధనల ప్రకారం ప్రతీ ఆటగాడు నిర్ణీత సమయంలో కనీసం ఒక మ్యాచ్ అయినా ఆడి ఉండాలి. టెస్టులకు 12 నుంచి 15 నెలలు, పరిమిత ఓవర్ల క్రికెట్‌కు 9 నుంచి 12 నెలల కాలాన్ని ప్రామాణికంగా తీసుకుంటారు. ఒకవేళ ఆటగాడు గాయం వల్ల లేదా జట్టులో చోటు దక్కక సుదీర్ఘకాలం మ్యాచ్‌లు ఆడకపోతే అతడి పేరును ర్యాంకింగ్స్ నుంచి తొలగిస్తారు. ఉదాహరణకు 2008లో పార్థివ్ పటేల్ జట్టుకు దూరమైనప్పుడు




2009లో అతడి పేరును తొలగించారు. తిరిగి 2016లో పునరాగమనం చేసినప్పుడు పాత రేటింగ్‌తో మళ్లీ జాబితాలోకి చేర్చారు. అలాగే రిటైర్మెంట్ ప్రకటించిన ప్లేయర్లను ఆయా ఫార్మాట్ల నుంచి మినహాయిస్తారు.రేటింగ్ పాయింట్లు ఇచ్చే ప్రత్యేక ఆల్గారిథమ్ర్యాంకింగ్స్ నిర్ణయించడానికి ఐసీసీ ఒక సంక్లిష్టమైన ఆల్గారిథమ్‌ను ఉపయోగిస్తుంది. 0 నుంచి 1000 పాయింట్ల స్కేలుపై ఆటగాళ్లకు రేటింగ్ ఇస్తారు. ఏ ఆటగాడైనా 900 పాయింట్లు దాటితే దాన్ని అత్యంత అరుదైన ఘనతగా భావిస్తారు. సాధారణంగా 750 పాయింట్లు సాధించిన వారు టాప్-10లో చోటు దక్కించుకుంటారు. 500 పాయింట్లకు పైన ఉంటే మంచి ప్రదర్శనగా పరిగణిస్తారు. కేవలం పరుగులు, వికెట్లు మాత్రమే కాకుండా మ్యాచ్ పరిస్థితి, ప్రత్యర్థి జట్టు బలం, పిచ్ తీవ్రతను బట్టి పాయింట్లు మారుతుంటాయి.
మ్యాచ్‌పై చూపిన ప్రభావమే కీలకంఒక బ్యాటర్ చేసిన పరుగులు లేదా బౌలర్ తీసిన వికెట్లు ఆ మ్యాచ్ ఫలితాన్ని ఏ స్థాయిలో ప్రభావితం చేశాయనేది చాలా ముఖ్యం. కష్టమైన పరిస్థితుల్లో, బలమైన బౌలింగ్ దాడిపై చేసిన 50 పరుగులు.. తేలికపాటి పిచ్‌పై చేసే సెంచరీ కంటే ఎక్కువ రేటింగ్ పాయింట్లను తెచ్చిపెడతాయి. అలాగే ప్రత్యర్థి జట్టులోని ప్రధాన బ్యాటర్ల వికెట్లు తీస్తే బౌలర్‌కు లభించే రేటింగ్ పాయింట్లు భారీగా పెరుగుతాయి. ఇలా మ్యాచ్ తీవ్రతను బట్టి లెక్కలు వేస్తూ ఐసీసీ పాయింట్లను కేటాయిస్తుంది.

# పీఎఫ్‌పై కేంద్ర ప్రభుత్వం సూపర్ న్యూస్.. ఇకపై రూ.25 వేలు.. త్వరలో నిర్ణయం..!

దేశంలో ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేసేవారికి ఊరట కలిగించేలా కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్ణయానికి శ్రీకారం చుడుతోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్(ఙూఖీ) పథకం పరిధిని మరింత విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు పీఎఫ్ కనీస శాలరీ లిమిట్ రూ.15 వేలు మాత్రమే ఉంది. దీంతో రూ.15 వేలు శాలరీ ఉన్నవారు ఖచ్చితంగా పీఎఫ్‌లో చేరాల్సి ఉంటుంది. ఆ పైన వేతనం పొందేవారు స్వచ్ఛంధంగా ఇందులో చేరవచ్చు. యజమాని, ఉద్యోగి అంగీకారంతో పీఎఫ్ పరిధిలో చేరవచ్చు. దీంతో అధిక జీతం పొందేవారు పీఎఫ్ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. దీంతో పీఎఫ్ వేతన పరిమితిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తుండగా.. ఇప్పుడు కేంద్రం ఎట్టకేలకు దిగొచ్చింది.
రూ.25 వేలకు వేతన పరిమితి పెంపు..!
పీఎఫ్ శాలరీ లిమిట్‌ను రూ.25 వేలకు పెంచేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. అయితే కేంద్ర ఆర్థికశాఖ ఈ ప్రతిపాదనను కేబినెట్ ముందు ఉంచనుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన తర్వాత కొత్త వేతన పరిమితి అమల్లోకి వస్తుంది. వేతన పరిమితి పెంచడం వల్ల చాలామంది ఉద్యోగులు పెన్షన్ పరిధిలోకి రానున్నారు. రిటైర్మెంట్ తర్వాత ప్రతీనెలా




పెన్షన్ ప్రయోజనాలు అందుకోనున్నారు. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుత వేతన పరిమితి రూ.15 వేలుగా ఉండటంతో.. 12 శాతం చొప్పున లెక్కిస్తే రూ.1800 కట్ అవుతుంది. దీని ప్రకారం పెన్షన్ చెల్లింపులు లెక్కిస్తారు. పెన్షన్ = (సగటు జీతం ఇ సర్వీసు కాలం)/70 ప్రాతిపదికన పెన్షన్ లెక్కిస్తారు.10 ఏళ్ల సర్వీసుకు ఎంత పెన్షన్ వస్తుంది..
ఒక వ్యక్తి 10 ఏళ్లు ఉద్యోగం చేస్తే ప్రస్తుతం ఉన్న రూ.15 వేల వేతన పరిమితి ప్రకారం రూ.2,143 పెన్షన్ వస్తుంది. అదే రూ.25 వేలకు పెంచితే రూ.3,571కి పెరుగుతుంది. ఇక 20 ఏళ్లు ఉద్యోగం చేసినవారికి ప్రస్తుతం రూ.4,714 అందుతుంది. రూ.25 వేలకు పెరిగే రూ.7,857కు పెన్షన్ అమౌంట్ పెరుగుతుంది. ఇక 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి ప్రస్తుత రూ.15 వేల లిమిట్ ప్రకారం రూ.6,857 అందుతుంది. రూ.25 వేలకు పెరిగితే రూ.11,429కి పెరుగుతుంది. వేతన పరిమితి పెరగడం వల్ల పెన్షన్ అమౌంట్ కూడా పెరగనుంది. దీని వల్ల రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ ప్రతీ నెలా అధిక మొత్తంలో పొందవచ్చు. అయితే ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని రూ.5 వేలకు పెంచాలనే డిమాండ్లు ఉద్యోగాల సంఘాల

శుక్రవారం,
సెప్టెంబర్ 04, 2026

తెలంగాణ డైలి న్యూస్

6



## రజనీకాంత్ 'జైలర్ 2' విడుదల వాయిదా

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న 'జైలర్ 2' సినిమాపై అభిమానులకు భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ నెలలో విడుదల కానుంది. అయితే రజనీ మూవీ విడుదల వాయిదా పడుతోందని ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై నిర్మాతలు ఫుల్ క్లారిటీ ఇచ్చారు.సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' విడుదల తేదీ వాయిదా పడుతుందని, సినిమాలోని పలు భాగాలను తిరిగి చిత్రీకరిస్తున్నారని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీంతో రజనీ ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు లోనయ్యారు. తాజాగా ఈ ప్రచారంపై 'సన్ పిక్చర్స్' నిర్మాణ సంస్థ స్వయంగా స్పష్టతనిచ్చింది. ఈ చిత్రం అక్టోబర్ 15న ఘనంగా విడుదల కానుందని క్లారిటీ ఇచ్చింది. తాజాగా తమ అధికారిక 'శ' (ట్విట్టర్) ఖాతాలో జైలర్ సినిమాకు సంబంధించిన ఒక కొత్త పోస్టర్‌ను పంచుకుంటూ, సినిమా విడుదల వాయిదా పడలేదని సన్ పిక్చర్స్ ధృవీకరించింది. పోస్టర్‌తో పాటు, 'ఈ చిత్రం అక్టోబర్ 15న తెరపైకి రానుంది' అని రాసింది. ఈ చిత్రం దసరా పండుగ సెలవుల్లో విడుదలవుతున్నందున, తొలి వారాంతంలో బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లను రాబట్టే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన కంటెంట్ రజనీకాంత్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా యాక్షన్ సీన్స్ తో కూడిన టీజర్ కు యూట్యూబ్ లో భారీగా రెస్పాన్స్ వచ్చింది. ఇక ఆగస్టులో, అనిరుధ్ రవిచందర్ స్వరపరిచిన 'ఆలా బొలేలో' సాంగ్ విడుదలైంది. తెలుగు హీరోయిన్ పూర్ణ ఇందులో నటించడం గమనార్హం. అలాగే ఈ సాంగ్ లో రజనీకాంత్ మాస్ లుక్ ను అభిమానులు ఎంతగానో ఇష్టపడవుల్లో విడుదలవుతున్నందున, తొలి వారాంతంలో బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లను రాబట్టే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన కంటెంట్ రజనీకాంత్ అభిమానులన్నారు.నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో, కలానిధి మారన్ (సన్ పిక్చర్స్) నిర్మింకోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న 'జైలర్ 2' సినిమాపై అభిమానులకు భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ నెలలో విడుదల కానుంది. అయితే రజనీ మూవీ విడుదల వాయిదా పడుతోందని ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై నిర్మాతలు ఫుల్ క్లారిటీ ఇచ్చారు.చిన ఈ చిత్రం, 2023లో వచ్చిన సూపర్ హిట్ 'జైలర్' చిత్రానికి సీక్వెల్. రజనీకాంత్, రమ్యకృష్ణన్ మళ్లీ భార్యాభర్తలుగా కనిపించనుండగా, యోగి బాబు, మీర్నా, రిత్విక్ తమ పాత్రలలో కొనసాగుతున్నారు. మొదటి భాగంలోని మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్‌లతో పాటు, ఈసారి ఎస్.జె. సూర్య, మిథున్ చక్రవర్తి, విద్యా బాలన్, సూరజ్ వెంజరమూడు తదితరులు ఈ సినిమాలో కనిపించనున్నారు. ఈసారి బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి కూడా ప్రత్యేక పాత్రల్లో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. త్వరలోనే దీనిపై ఓ క్లారిటీ రానుంది.

## 'పద్మావత్' సినిమాలోని ఆత్మార్పణం సీన్‌పై స్వరా భాస్కర్ కామెంట్స్

'పద్మావత్' సినిమాలోని ఆత్మార్పణం సన్నివేశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో బాలీవుడ్ నటి స్వర భాస్కర్ స్పందించారు. తాను రాణి పద్మావతిని లేదా ఆత్మార్పణం చేసుకున్న మహిళలను 'పిరికివాళ్లు' అని అనలేదని స్పష్టం చేశారు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి ..బాలీవుడ్ హీరోయిన్ స్వర భాస్కర్ సినిమాల కంటే వివాదాలతోనే ఆమె ఎక్కువగా ఫేమస్ అయ్యారు. లెటెస్ట్‌గా ఆమె 'పద్మావత్' సినిమాలోని ఆత్మార్పణం సీన్‌పై ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాణి పద్మావతితో పాటు అగ్నికి ఆహుతైన మహిళలను స్వరా "పిరికివాళు ,," అన్నారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి.ఈ వివాదంపై ఆమె స్పందించారు. తన వ్యాఖ్యలను సోషల్ మీడియాలో వక్రీకరించి తప్పుగా ప్రచారం చేస్తున్నారని క్లారిటీ ఇచ్చారు. తాను రాణి పద్మావతిని 'పిరికివారు' అని అనలేదని, మహిళలను అవమానించే ఉద్దేశం తనకు లేదన్నారు. "సినిమాలోని ఆ సన్నివేశాన్ని చూస్తున్నప్పుడు నాకు ఓ ఆలోచన వచ్చింది. అత్యాచారానికి గురై, ప్రాణాలతో బయటపడితే.. 'నేను ఎందుకు చనిపోలేదు?' అని కుమిలిపోవాలా?" అని ప్రశ్నించారు. అత్యాచారానికి గురైన మహిళ.. ప్రాణాలతో బయటపడినందుకు తాను ఏదో ఘోరమైన తప్పు చేసినట్టుగా, పిరికిదానిలా భావించే దుస్థితి ఈ సమాజంలో ఉండకూడదనేదే తన అసలు ఉద్దేశమని స్వరా స్పష్టం చేశారు.అత్యాచారానికి గురైన మపిరికివాళ్లు' అని అనలేదని స్పష్టం చేశారు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి ..చే ఇందులోని చారిత్రక అంశాలు, ముఖీళకు.. నీ ప్రాణాల కంటే నీ పవిత్రతే ముఖ్యం అనే'పద్మావత్' సినిమాలోని ఆత్మార్పణం సన్నివేశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో బాలీవుడ్ నటి స్వర భాస్కర్ స్పందించారు. తాను రాణి పద్మావతిని లేదా ఆత్మార్పణం చేసుకున్న మహిళలను 'పిరికివాళ్లు' అని అనలేదని స్పష్టం చేశారు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి .. తప్పుడు సందేశాన్ని ఈ సమాజం ఎప్పటికీ ఇవ్వకూడదు అన్నారు స్వరా. ఒక మహిళ అఘాయిత్యానికి గురైన తర్వాత బతికి బయటపడితే... అక్కడితో ఆమె జీవితం ముగిసిపోయిన'పద్మావత్' సినిమాలోని ఆత్మార్పణం సన్నివేశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో బాలీవుడ్ నటి స్వర భాస్కర్ స్పందించారు. తాను రాణి పద్మావతిని లేదా ఆత్మార్పణం చేసుకున్న మహిళలను 'పిరికివాళ్లు' అని అనలేదని స్పష్టం చేశారు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి ..చే ఇందులోని చారిత్రక అంశాలు, ముఖ్యంగా 'ఆత్మార్పణం' సన్నివేశాలపై చర్చ కొనసాగుతోంది. మహిళలపై దాడులు, వారి గౌరవం, జీవించే హక్కు లాంటి అంశాలను ఈ సన్నివేశాలతో ఎలా చూపించాలన్న దానిపై అప్పటినుంచే భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పుడు స్వరా భాస్కర్ చేసిన వ్యాఖ్యలు చల్లారిన ఆ వివాదాన్ని మరోసారి రగిలించాయి.



## 'యేషనాగుల కట్టమీద' సాంగ్‌కు శ్రీముఖి సూపర్బ్ డ్యాన్స్.



తెలంగాణ ఫోక్ సాంగ్ 'యేషనాగుల కట్టమీద' సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. చాలా ఏళ్ల క్రితమే ఈ పాట వచ్చినప్పటికీ ఇప్పుడు కొత్తగా నాని ది ప్యారడైజ్ లో యాడ్ చేశారు. కొన్ని రోజుల క్రితమే రిలీజైన ఈ ఫోక్ మాస్ సాంగ్ యూట్యూబ్ లో టాప్ లో ట్రెండ్ అవుతోంది. ఆకట్టుకునే లిరిక్స్ దుమ్మురేపే మ్యూజిక్ అలాగే నాని -- కీర్తి సురేష్ ల మాస్ స్టెప్పులు.. వెరసి 'యేషనాగుల కట్టమీద' సాంగ్ నే నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా సరే ఈపాటే వినిపిస్తోంది. యూట్యూబ్, ఇన్ స్టా గ్రామ్, ఫేస్ బుక్, ట్విట్టర్.. ఇలా ఏ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ చూసినా ఈ పాటకు సంబంధించిన వీడియోలు, రీల్సే దర్శనమిస్తున్నాయి. సామాన్యులతో పాటు సెలబ్రిటీలు కూడా ఈ ఫోక్ సాంగ్ కు ఉత్సాహంగా స్టెప్పులేస్తున్నారు. తాజాగా స్టార్ యాంకర్ శ్రీముఖి 'యేషనాగుల కట్టమీద' సాంగ్ కు తనదైన శైలిలో డ్యాన్స్ చేసింది. పాటకు తగ్గట్టుగా అద్దిరిపోయే స్టెప్పులేసింది. అనంతరం ఇన్ స్టా గ్రామ్ ద్వారా వీడియోను పోస్ట్ చేసింది.కాగా జిమ్ కి వెళ్లిన శ్రీముఖి అక్కడి నుంచే ఈ 'యేష నాగుల కట్టమీద' పాటకు డాన్స్ చేసి అదరగొట్టేసింది . ఈ వీడియోలో వైట్ కలర్ టీ షర్టు , బ్లూ కలర్ మినీ షార్టు ధరించి, పోనీటైల్ తో కనిపించిన శ్రీముఖి '

## థియేటర్లలో ఇరుముడి సంచలనం



బాక్సాఫీస్ వద్ద చిన్న చిత్రాలు, భక్తిరస లేదా విభిన్న కథాంశంతో వచ్చే సినిమాలు సరికొత్త చరిత్రను సృష్టిస్తున్నాయి. ఇటీవల విడుదలైన 'ఇరుముడి' థియేటర్లలో ప్రభంజనం సృష్టిస్తూ ఏకంగా రూ. 200 కోట్ల వసూళ్ల మైలురాయిని అధిగమించింది. సాదాసీదాగా థియేటర్లలోకి అడుగుపెట్టిన ఈ చిత్రం, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ అద్భుతమైన కలెక్షన్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రయాణం ప్రారంభించిన 'ఇరుముడి', వారాంతాల్లోనే కాకుండా వర్కింగ్ డేస్‌లో కూడా హౌస్‌ఫుల్ కలెక్షన్లతో నడిచింది. ముఖ్యంగా తండ్రి కూతురు బంధంతో సాగే ఈ ఎమోషనల్ డ్రామా కోసం ప్రేక్షకులు ఈ సినిమాకు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పట్టారు. మౌత్ టాక్ బాగా పనిచేయడంతో ప్రపంచవ్యాప్తంగా కలెక్షన్ల వర్షం కురిసి, తక్కువ సమయంలోనే రూ. 200 కోట్ల గ్రాస్ మార్క్‌ను టచ్ చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రయూనిట్ రిలీజ్ చేసిన సర్ ప్రైజింగ్ గా అనిపించింది. అయ్యప్ప స్వామిలా పులిపై కూతురి పాత్రధారి కూర్చుని ఉండగా.. పక్కనే రవితేజ, ప్రియా భవానీ శంకర్ నిలబడి ఉన్నారు.చాలా మంది భక్తులు తమ పిల్లలతో ఇదే తరహా ఫోటోస్ దిగుతూ ఉంటారు. అయితే ఇప్పుడు సినిమాలోని లేని ఈ ఫోటను రూ.200 కోట్లకు పైగా కలెక్షన్స్ వచ్చిన సందర్భంగా విడుదల చేయడంతో

## మమిత బైజుకు అస్వస్థత



చిత్రసీమలో వరుస హిట్ చిత్రాలు అందించి అభిమానులకు ఎంతో దగ్గరైన కథానాయిక మమితా బైజు. ఆమె విజయ్, సూర్యలతో కలిసి చిత్రాలలో నటించి మెప్పించింది. 2026లో ఇన్ని హిట్ చిత్రాలు ఇచ్చిన మమితా బైజు ఆసుపత్రిలో చేరారు. దీంతో ఆమె అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అసలు ఏం జరిగిందంటే..

ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో వరుస హిట్లతో స్టార్ డమ్ సంపాదించుకున్న హీరోయిన్ మమితా బైజు. మలయాళ చిత్రసీమలోకి కథానాయికగా ప్రవేశించి, ప్రస్తుతం తమిళ చిత్రసీమలో అగ్ర కథానాయికగా కొనసాగుతుంది ఈ ముద్దగుమ్మ. ఈ 2026 సంవత్సరంలోనే ఆమె నటించిన మొత్తం 4 చిత్రాలు విడుదలయ్యాయి. ఆమె తొలుత మలయాళ చిత్రసీమలో సహాయ పాత్రలలో నటించినఎచిత్రసీమలో వరుస హిట్ చిత్రాలు అందించి అభిమానులకు ఎంతో దగ్గరైన కథానాయిక మమితా బైజు. ఆమె విజయ్, సూర్యలతో కలిసి చిత్రాలలో నటించి మెప్పించింది. 2026లో ఇన్ని హిట్ చిత్రాలు ఇచ్చిన మమితా బైజు ఆసుపత్రిలో చేరారు. దీంతో ఆమె అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అసలు ఏం జరిగిందంటే:ప్పటికీ, 'సూపర్ శరణ్య', 'ప్రేమలు' వంటి చిత్రాల ద్వారా సూపర్ హిట్స్ అందుకున్నారు. దీంతో ఆమె క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఆ తర్వాత ఆమె జి.వి. ప్రకాష్ కుమార్ సరసన 'రెబెల్' చిత్రంతో తమిళ చిత్రసీమలోకి కథానాయికగా ప్రవేశించారు. అనంతరం 'డ్యూడ్' తమిళంలో ఆమెకు తొలి హిట్ చిత్రంగా నిలిచింది. ఆ విధంగా ఆమె తమిళ చిత్రాలలో నటిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో, ఆమె ఈ 2026 సంవత్సరంలోనే పలు ఈ పరిస్థితిలో, ఆమె ఇప్పుడు ఆసుపత్రిలో చేరారు. అధిక జ్వరం, ఒళ్లు నొప్పుల కారణంగా ఆయనను ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. జ్వరం కారణంగా ఆసుపత్రిలో చేరిన అనంతరం, ఈ వారం క్లైడ్ మలయాళీ ం కోసం ఆస్ట్రేలియాకు వెళ్లాల నుకున్న తన పర్యటనను రద్దు చేసుకున్నట్లు కూడా తెలుస్తోంది. ఒక వీడియోలో మమితా బైజు మాట్లాడుతూ, తనకు విశ్రాంతి తీసుకోవడం తప్ప మరో మార్గం లేదని, వైద్యులు కూడా పూర్తి విశ్రాంతి తీసుకోమని సలహా ఇచ్చారని చెప్పారు. దురదృష్టవశాత్తు, మనం వాగ్దానం చేసిన రోజున నేను అక్కడికి చేరుకోలేను. నేను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాను. అవకాశం ఉండి ఉంటే నేను అక్కడికి వచ్చేదాన్ని, కానీ ఇప్పుడు పూర్తి విశ్రాంతి తీసుకోమని వైద్యులు నాకు సలహా ఇచ్చారు. అంతేకాకుండా, ప్రయాణం వల్ల శారీరక నొప్పి, అలర్జీలు వస్తాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయాణించవద్దని వైద్యులు నాకు సలహా ఇచ్చారు. తనకు వేరే మార్గం లేక ఎలాగైనా వచ్చేదాన్నని చెప్పుకొచ్చింది మమి. ప్రస్తుతం ఈ వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది.మమిత ఒకే సంవత్సరంలో 200 కోట్ల రూపాయల 3 హిట్ చిత్రాలు ఇచ్చింది, అందుకే ఆమె అందరి దృష్టిని ఆకర్షించి ఉంటుందని అభిమానులు కామెంట్ చేయడం కూడా గమనార్హం. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఒక వీడియో కూడా ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.